స్నేహితుల దినోత్సవం

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 4: తంగళ్లపల్లిలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఫ్రెండ్స్ క్లబ్ లో అధ్యక్షుడు ఎడ్మల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రంగు అంజయ్య, సామల గణేష్, ముక్క శ్రీనివాస్, జూకంటి శివశంకర్, శ్రీనివాస్, లింగాల భూపతి, రత్నాకర్, బాల్‌రెడ్డి ,జీవన్ మూర్తి, పర్శరాములు ఉన్నారు.

ఘనంగా 'గానమే నా ప్రాణం'

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 4: బొప్పాపూర్‌లోని హేమాద్రి గార్డెన్‌లో అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో గానమే నా ప్రాణం కార్యక్రమం ఘనంగా జరిపారు. ఆదివారం అయ్యప్ప దీక్షా సమితి సభ్యులు ప్రత్యేక వేదికపై గాన కచేరి ఏర్పాటు చేసి అయ్యప్ప గీతాలాలపించారు.

బ్రిడ్జి పనుల అడ్డగింత

వేములవాడ రూరల్, ఆగస్టు 4: వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలో కోరుట్ల-వేములవాడ రహదారిలో జరుగుతున్న బ్రిడ్జి పనులను గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ పనులతో సమీపంలో పొలాల్లోకి నీరు నిలుస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మట్టిని చెరువులో నుంచి అక్రమంగా కాంట్రాక్టర్ తరలిస్తున్నారనీ గ్రామస్తులు ఆరోపించారు. కాగా, కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు తిరిగి ప్రారంభించారు.

స్తోత్రపదమాలికలు గ్రంథావిష్కరణ

వేములవాడ టౌన్, ఆగస్టు 4: రాజన్న ఆలయ అనుబంధంగా నిర్వహిస్తున్న సంస్కృత కళాశాలలో ఆదివారం రిటైర్డ్ తెలుగు పండిట్ కొనుకటి బాలకిషన్ రాసిన స్తోత్రపదమాలికలు అనే గ్రంథాన్ని కవి, పండితులు అమరవాది లక్ష్మణాచార్యులు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్కృత కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిగుళ్ళ శ్రీహరిశర్మ కవిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆవుల మల్లారెడ్డి, అనంతాచార్యులు, లక్ష్మణస్వామి, ఎర్రోజు వెంకటేశ్వర్లు,ప్రకాశ్, శ్రీకాంత్, భూమయ్య, కోటయ్య, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ప్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువతీ యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689.
NT-332611

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'స్వచ్ఛదనం-పచ్చదనం'పై దృష్టి పెట్టాలి

- జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య
- ముస్తాబాద్‌లో పర్యటన
- వైకుంఠధామం, డంప్‌యార్డుల పరిశీలన
- నిర్వాహణ బాగలేదంటూ ఆగ్రహం

ముస్తాబాద్‌లో కంపోస్ట్ షెడ్‌ను పరిశీలిస్తున్న డీపీవో వీరబుచ్చయ్య

ముస్తాబాద్, అగస్టు 4: నేటి నుంచి నిర్వహించనున్న స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అధికారులను ఆదేశించారు. ఊరూరా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా సోమవారం కలెక్టర్ ముస్తాబాద్‌కు రానున్న నేపథ్యంలో ఆదివారం డీపీవో పర్యటించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వైకుంఠధామం, డంప్ యార్డు, కంపోస్ట్‌షెడ్లు, నర్సరీలను పరిశీలించారు. నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యాన్ని వీడాలని సూచించారు. కలెక్టర్ రాను న్న దృష్ట్యా అధికారులందరూ అలర్ట్ గా ఉండాలన్నారు. గ్రామంలో సేకరించిన చెత్తను డంప్‌యార్డులో వేసి వేరు చేయాలని, డంపుయార్డు ద్వారా వస్తున్న ఆదాయం వివరాలను తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో రాజేందర్, తహసీల్దార్ సురేశ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఏపీఎం దేవయ్య, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పవర్‌లూమ్ యజమానులు, ఆసాములతో సమావేశం

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్, చిత్రంలో కలెక్టర్ సందీప్‌కుమార్

కలెక్టరేట్, ఆగస్టు 4: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్, సెస్ చైర్మన్, అధికారులు, పవర్‌లూమ్ యజమానులు, ఆసాములతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవర్ సబ్సిడీ, కోర్టు కేసు, ఎస్ఎస్ఐ యూనిట్ల నిర్వహణపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సమస్యల పరిష్కారానికి సర్కారు సానుకూలంగా ఉన్నదని స్పష్టం చేశారు. ఇప్పటికే బతుకమ్మ చీరెల బకాయిలు విడుదల చేసిందని గుర్తు చేశారు. అలాగే స్కూల్ యూనిఫాం క్లాత్ ఆర్డర్‌ను అందించిందన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలు మినహా అన్ని సమస్యల పరిష్కరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ విషయమై పలుమార్లు చర్చించామని సీఎం, మంత్రులతో చర్చించామని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో పవర్ లూమ్‌కు అందిస్తున్న రాయితీలు ప్రోత్సాహకాలపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. పవర్ లూమ్ పరిశ్రమలో విద్యుత్ సబ్సిడీ సమస్య పరిష్కరిస్తామని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్ శాఖ ఏడీ సాగర్ ఉన్నారు.

మల్లయ్య పోరాటం స్ఫూర్తిదాయకం

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 4: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నాగుల మల్లయ్య చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమని ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలోని మాన్య కల్యాణ మండపంలో ఆదివారం నాగుల మల్లయ్య 37వ స్మారక పురస్కార ప్రదానోత్సవం నిర్వహించారు. ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ప్రముఖ కవి, రచయిత జూకంటి జగన్నాథంకు నాగుల మల్లయ్య స్మారక పురస్కారాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కవి, రచయితగా 50ఏండ్లుగా జూకంటి జగన్నాథం అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నాగుల సత్యనారాయణగౌడ్, ఎండీ సలీం, నాగుల సంతోష్‌గౌడ్, చొప్పదండి ప్రకాష్, గడ్డం నర్సయ్య, ఆకునూరి బాలరాజు ఉన్నారు.

వైద్యసేవలను వినియోగించుకోవాలి..

వేములవాడ, ఆగస్టు 4: వేములవాడ ఏరియా దవాఖానలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, జిల్లా వైద్యాధికారి వసంతరావు, ఏఎస్పి శేషాద్రిని రెడ్డితో కలిసి సందర్శించారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ఖాళీగా ఉన్న స్త్రీ వైద్య నిపుణురాలు, కీళ్ల ఎముకల వైద్య నిపుణుల పోస్టులను కూడా భర్తీ చేసేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతామని చెప్పారు. ఇక పోస్టుమార్టం సేవలు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని, ఇందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. పాలిటివ్ కేర్‌లో చికిత్స పొందుతున్న కోనరావుపేటకు చెందిన చంద్రమౌళి, కనగర్తికి చెందిన ముకుందంతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అధికారులకు సూచించడమే కాకుండా వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలని చెప్పారు. ఇక్కడ జిల్లా దవాఖాన సమన్వయ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సంతోష్‌చారి, వైద్యులు ప్రవీణ్, శ్రీనివాస్, తహసీల్దార్ మహేశ్‌కుమార్, సీఐ వీర ప్రసాద్, పర్యవేక్షకుడు నాగరాజు ఉన్నారు.

'తీజ్'ను ఘనంగా జరుపుకోవాలి

మాట్లాడుతున్న గజన్‌లాల్ నాయక్

సిరిసిల్ల టౌన్, ఆగస్టు 4: గోర్ సమాజ్ సాంప్రదాయం ప్రకారం తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని జిల్లా గోర్ నాయకుడు భూక్య గజన్‌లాల్ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం సిరిసిల్లలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని తండాల్లో నాయక్, కారోబార్లు కలిసి పెళ్లి కాని ఆడబిడ్డలతో గోర్ సమాజ్ సాంప్రదాయం ప్రకారం తీజ్ ఉత్సవాలను ఈ నెల 6 లేదా 13వ తేదీల్లో ప్రారంభించుకోవాలని సూచించారు. ముగింపు తేదీని జిల్లా కమిటీ నిర్ణయించి ప్రకటిస్తుందని వెల్లడించారు. బానోత్ గోపి నాయక్, లకవత్ శర్మన్‌నాయ క్, భూక్య హజునాయక్, మలోత్ ప్రకాష్‌నాయక్, గుగులోత్ రవిలాల్‌నాయక్, అజ్మీరా భాస్కర్ నాయక్, భూక్య రాజునాయక్ ఉన్నారు.

ఓవర్‌లోడ్‌తో ప్రయాణించవద్దు

వీర్నపల్లి: డ్రైవర్లకు సూచనలిస్తున్న ఎస్ఐ

వీర్నపల్లి , ఆగస్టు 4: ఆటోలు, ఇతర వాహనాల డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ఓవర్‌లోడ్‌తో వెళ్లవద్దని ఎస్ఐ ఎల్లాగౌడ్ సూచించారు. వీర్నపల్లిలో ఆటో డ్రైవర్లకు ఆదివారం ట్రాఫిక్‌రూల్స్‌పై అవగాహన కల్పించారు. తాగి ఆటోలు నపితే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనాలకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు.

ముస్తాబాద్,అగస్టు 4:వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్ఐ గణేష్ పిలుపునిచ్చారు. ముస్తాబాద్‌లో ఆటో డ్రైవర్లతో ఆదివారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అతివేగంగా వెళ్లి ప్రయాణికుల ప్రాణాలను బలిపెట్ట వద్దన్నారు.

కేసులు నమోదు చేస్తాం

బోయినపల్లి, ఆగస్టు 4: పరిమితికి మించి ప్రయాణకులను తీసుకెళ్తే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. ఆదివారం బోయినపల్లిలో ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. వారికి ట్రాఫిక్‌రూల్స్‌ను వివరించారు. హెడ్‌కానిస్టేబుల్ సత్తయ్య ఉన్నారు.

కళ తప్పిన ప్రకృతి వనాలు

కనగర్తి ప్రకృతివనం వద్ద పెరిగిన చెట్లపొదలు

కోనరావుపేట, ఆగస్టు 4:బీఆర్ఎస్ సర్కారు ఊరురా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు కళవిహీనంగా మారుతున్నాయి. పచ్చని పల్లెలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశ్యంతో కేసీఆర్ ప్రభుత్వం పతి గ్రామంలో పల్లె పకృతి వనాలను ఏర్పాటు చేసింది. కానీ అధికారులు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు ఎదుగుతున్నాయి. దీంతో లోనికి వెళ్లడానికి ఇబ్బంది మారింది. ప్రకృతి వనాలు అడవులను తలపిస్తూ కీటకాలు, విష ప్రాణులకు నిలయంగా మారాయి.

డిగ్రీ కాలేజీ ఉద్యమానికి మద్దతు

ముస్తాబాద్; ఆగస్టు 4: డిగ్రీ కాలేజీ ఏర్పాటు ఉద్యమానికి వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని సామాజిక కార్యకర్త చింతోజి బాలయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ , గూడెంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులతో విన్నపాలు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇక్కడ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఈశ్వరయ్య సంతోష్‌చారి సద్గుణ, భాస్కరా చారి, శ్రీనివాస్, సత్యనారాయణ, రవి, రాజు నరేశ్ పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో దారి మరమ్మతు

కోనరావుపేట, ఆగస్టు 4: గ్రామస్తులు, వాహనదారుల కష్టాలను చూసి ఆ యువకుడు చలించిపోయాడు. సొంత ఖర్చులతో రోడ్డును బాగు చేయించి పలువురి మన్నన పొందాడు. మండలంలోని మంగళ్లపల్లి గ్రామానికి కిలోమీటర్ మేర ఉన్న రోడ్డు గుంతల మయం కావడంతో పాటు బురదగా మారింది. దీంతో గ్రామానికి చెందిన ఓరం శరత్ ముందుకు వచ్చి రూ.లక్ష వెచ్చించి రోడ్డుపై మొరం పోయించి చదును చేయించాడు.

కుక్కల దాడిలో రైతుకు గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు, 4: మండలంలోని నారాయణపూర్ శివారులో చెత్త డంపు నుంచి వచ్చిన కుక్కల గుంపు ఓ రైతుపై దాడి చేశాయి. రాగట్లపల్లికి చెందిన రైతు సతీ శ మరో రైతు మల్లేశంను తన బైక్‌పై తీసుకువస్తుండగా గ్రామ శివారులోని శీతల బండ వద్ద చెత్త కుప్పపై ఉన్న కుక్కలు మల్లేశంపై దాడి చేసి గాయపరిచాయి. బా ధితుడిని చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

బావిలో దూకి ఆత్మహత్య

వేములవాడ రూరల్, ఆగస్టు 4: వేములవాడ రూరల్ మండలం తుర్కాషినగర్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబకలహాల తో బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ కబీర్ (41) భార్య కాపురానికి రాకపోవడంతో ముగ్గురు పిల్లలతో కొంతకాలంగా ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో కబీర్ మద్యానికి బానిసయ్యాడు. ఇటీవల కుటుంబ సభ్యులతో గొడవ జరగ్గా మనస్తాపంతో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ మారతి సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుడి సోదరుడు షేక్ గోరిమియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

విజయవంతం చేయాలి

రుద్రంగి, ఆగస్టు 2: ప్రభుత్వం సోమవారం నుంచి నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజాయవంతం చేయాలని ఎంపీడీవో నటరాజ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అన్ని గ్రామాల్లో 9వ తేది వరకు పారిశుధ్య, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

మతతత్వ బీజేపీకి తెలంగాణలో చోటులేదు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు



సాంబశివరావుకు వినతిపత్రం ఇస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

వేములవాడ, ఆగస్టు 4: మతతత్వ బీజేపీకి తెలంగాణలో చోటులేదని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనవేని సాంబశివరావు అన్నారు. వేములవాడలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం అనుమతి ఇవ్వడం సరికాదన్నారు. ఓట్లు, సీట్లు తగ్గిన ప్రధాని మోడీ అహంకారాన్ని మాత్రం వీడడం లేదని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్నాడని దుయ్యబట్టారు. డిసెంబర్ 26 నాటికి సీపీఐ ఆవిర్భవించి వందేండ్లు పూర్తవుతుందన్నారు. ఎర్రజెండా పార్టీలే తమ సమస్యలు పరిష్కరిస్తాయని కోట్లాది మంది ప్రజలు నమ్ముతుండడం సంతోషకరమన్నారు. చట్టసభల్లో సీట్లు తక్కువగా ఉ న్న ప్రజల్లో మాత్రం బలంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు కడారి రాములు ఉన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి..

రాజన్న ఆలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఆలయం ద్వారా వేతనాలు నేరుగా ఇప్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కార్మికులు ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతిపత్రం అందజేసి కోరారు. పీఎఫ్, ఈఎస్ఐ లాంటి సదుపాయాలు కల్పించి కనీసం 26 వేల రూపాయల వేతనం ఇప్పించాలని, గుర్తింపు కార్డులు ఇప్పించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఇక్కడ ఆలయ పారిశుధ్య విభాగం కార్మిక సంఘం నాయకులు కేతవ్వ, లక్ష్మి, దుర్గవ్వ ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు

గంభీరావుపేట: సంబురాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు

గంభీరావుపేట, ఆగస్టు 4: ఎస్సీ వర్గీకరణపై సు ప్రీం కోర్టు అనుకూలంగా తీర్పునిచ్చిన నేపథ్యం లో మండల కేంద్రంలోని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం సం బురాలు జరుపుకున్నారు. గంభీరావుపేటలో డ ప్పు చప్పుళ్ల మధ్య భారీ ర్యాలీ తీశారు. స్వీట్లు పంచిపెట్టారు. బీజేపీ మండలాధ్యక్షుడు అశో క్, ఎమ్మార్పీఎస్ నేతలు కానాపురం లక్ష్మణ్, మంగళి చంద్రమౌళి, ఇరిగి భాను, ఎర్రోళ్ల శంక ర్, భిక్షపతి, సందీప్, పరశురాములు, తిరుప తి, నరేశ్, శ్రీహరి, బాబు, బాలకిషన్, మహేశ్ తదితరులు ఉన్నారు.

నారాయణపూర్‌లో...

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 4: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ నారాయణపూర్‌లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు సంబురాలు నిర్వహిచారు. పటాకులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఇక్కడ ఎమ్మార్పీ ఎస్ జిల్లా కన్వీనర్ ఎన్గందుల భిక్షపతి ఉన్నారు.

ముస్తాబాద్ ఆగస్టు 4: మండలంలోని గూడెంలో ఎమ్మార్పీఎస్ నేతలు ర్యాలీ తీ శారు. ఇక్కడ బట్టు రాజయ్య, మండేపల్లి రాములు, దేవయ్య, బాలయ్య, రాజయ్య, శంకర్, ఆశోక్, కృషన్,కృష్ణ, రణధీర్ ఉన్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

విజేతలుగా నిలిచిన జట్ల క్రీడాకారులతో రాజు, మ్యాకల ఎల్లయ్య, నాగం కుమార్

చందుర్తి,ఆగసు 4: యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని బీఆర్ఎస్‌వై నియోజకవర్గ అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు పిలుపునిచ్చారు. ఆదివారం మూడపల్లి లో చందుర్తి ప్రీమియం లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం క్రీడారంగానికి విరివిగా నిధులు వెచ్చించాలని కోరారు. అనంతరం ఫైనల్ లో గెలుపొందిన హరీశ్ 11, చిరు 11 జట్లకు బహుమతులతో పాటు 20 వేల నగదు అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్ల య్య, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, మా జీ సర్పంచులు బాణాల రవీందర్ రెడ్డి, లిం గంపల్లి కరుణాకర్, సీనియర్ క్రీడాకారులు నేరెళ్ల మహేశ్, నక్క యాకుబ్ ఉన్నారు.

స్పోర్ట్స్‌స్కూల్‌కు ఎంపికైన లిఖితకు సన్మానం



లిఖితను సన్మానిస్తున్న జేఏసీ నాయకులు

బోయినపల్లి, ఆగస్టు 4: తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో నాలుగో తరగతిలో ప్రవేశం పొందిన మొగులోజీ లిఖితను మండల విశ్వబ్రాహ్మణ జేఏసీ నేతలు ఘనంగా సన్మానించారు. బోయినపల్లికి చెందిన మొగులోజీ మనస, గంగాచారి కూతురు లిఖిత ప్రవేశ పరీక్షలో 18వ ర్యాంకు సాధించింది. సన్మాన కార్యక్రమంలో ఉదారి నరసింహాచారి మాట్లాడుతూ లిఖితను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. మండల ప్రధాన కార్యదర్శి పాకోజు జగదీశ్వరాచారి, కోశాధికారి బోగోజీ గంగాధరాచారి, మొగులోజి గంగాచారి, బొగోజీ భూమయ్య, మొగులోజి లక్ష్మీనారాయణ, మొగులోజి లక్ష్మి రాజం, అక్కపల్లి శంకరయ్య, ఊదారి రమేశ్, బూరుగుపల్లి రమేశ్, ప్రసాద్, శేఖర్, లచ్చయ్య, సదానందం, సంగెం శ్రీను, కుంభోజు లక్ష్మణ్, నాగసముద్రం లక్ష్మణ్, మొగులోజు సత్తయ్య, రాజ్యారి రాములు ఉన్నారు.

నిహాన్విత పెద్ద మనసు

స్నేహితురాలి చికిత్సకు ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న నిహాన్విత

వీర్నపల్లి, ఆగస్టు 4: స్నేహితుల దినోత్సవం రోజున చిన్నారి నిహాన్విత పెద్ద మ న సు చూపింది. ఆపదలో ఉన్న స్నేహితురాలికి ఆర్థిక చేయూతనందించింది. మండలంలోని గర్జనపల్లికి చెందిన నయనశ్రీ అనారోగ్యం(క్యాన్సర్)తో బాధపడుతున్న ది. విషయం తెలుసుకొని చలించిపోయిన బుచ్చగారి రాకేశ్‌గౌడ్- శ్రావణి దంపతుల కూతురు నిహాన్విత వైద్య ఖర్చుల కోసం రూ.2500 నగదు బాధితురాలి ఇంటికెళ్లి వారి అమ్మకు అందించింది చిన్నారి నిహాన్వితను గ్రామస్తులు అభినందించారు.

ఆ'పూర్వ' ప్రోత్సాహం

కోనరావుపేట, ఆగస్టు 4: మండలంలోని మరిమడ్ల జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 2023-24 పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మూలవాగు మిత్ర మండలి మిత్రులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రోత్సహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రూ.5 వేలు అందించడంతో పాటు తల్లిదండ్రులను సన్మానించారు. అలాగే 6 నుంచి 9వ తరగతి వరకు ఏస్ఏలో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామస్తులు జింక శ్రీనివాస్, మాట్ల అశోక్, పుల్కం మల్లేశం, కుమ్మరి దిలిప్‌లు ఉన్నారు.

విద్యార్థులతో మిత్రమండలి సభ్యులు

ఒకరి అదృశ్యం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 4: వెంకటాపూర్‌కు చెందిన లంబ రాములు రెండు రోజుల క్రితం అదృశ్యమయ్యాడని ఎస్‌హెచ్‌వో కిషోర్‌రావు తెలిపారు. శని వారం గ్రామంలోని డబుల్ బెడ్రూం వద్ద ఉన్న పశువుల పాక వద్దకు పశువులకు మేత వేసేందుకు వెళ్లి తిరిగిరాలేదు. బంధువుల ఇంట్లో వెతికినా ఆచూకీ దొరక్కపోవడంతో రాములు భార్య లక్ష్మి ఠాణాలో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని వెల్లడించారు.

వృద్ధుడి ఆత్మహత్య

బోయినపల్లి, ఆగస్టు 4: మండలంలోని కొదురుపాకకు చెందిన కుడుదుల కొమురయ్య(70)ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ పథ్వీధర్ వివరాల ప్రకారం.. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కొమురయ్య మనోవేదనతో ఆదివారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకున్నాడు. మృతుడి భార్య కేతవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 4: తంగళ్లపల్లి మండలం మండేపల్లిలో ఆదివారం మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ఇందులో సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ గనప శివజ్యోతి, మాజీఎంపీటీసీ బుస్స స్వప్న, లింగం, మదన్‌మోహన్ రాగిపెల్లి కిష్టారెడ్డి, పసుల శేఖర్, పెద్ది రఘు, పన్యాల దుర్గారెడ్డి ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 4: మండలంలోని పలు గ్రామాల్లో వైద్య ఖర్చుల కోసం మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు అందించారు. దేవుని గుట్ట తండా, బొప్పాపూర్‌లో చెక్కులను అందించారు. ఇక్కడ ధరావత్ కళ్యాణ్‌నాయక్, వంగ శివరాములు, బొమ్మ నవేణి కృష్ణ, తదితరులు ఉన్నారు.

పెండింగ్ చలాన్ల చెల్లింపు

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 4: ఒక్క వాహనానికి 7 పెండింగ్ చలాన్‌లు ఉండడంతో వాహనదారుడి నుంచి కట్టించామని తంగళ్లపల్లి ఎస్ఐ సుధాకర్ తెలిపారు. వాహనాల తనిఖీల క్రమంలో పెండింగ్ చాలన్లను గుర్తించామన్నారు.

కోడె మొక్కుల చెల్లింపు

వేములవాడ టౌన్, ఆగస్టు 4: రాజన్న ఆలయ అభివృద్ధికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్ల నిధుల కేటాయించిన నేపథ్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజన్నకు 50 కోడెమొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

మీడియా ఇన్‌చార్జిగా రాములు

ఇల్లంతకుంట, అగస్టు 4 : కేటీఆర్ యువసేన మానకొండూర్ నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జిగా మండలంలోని గొల్లపల్లికి చెందిన ఒరుపుల రాములు నియమితులయ్యాడు. ఆదివారం కేటీఆర్ యుసేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మ నోహర్ ఆయనకు నియామకపు పత్రం అందజేశారు.

ఉత్తమ భజనకు బహుమతి

ఇల్లంతకుంట, అగస్టు 4 : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్లబొప్పాపూర్ గ్రామంలో ఆదివారం అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో అఖండ భజన అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెంది రాధా కృష్ణ భజన మండలి సభ్యులు చేసిన ప్రదర్శనకు ప్రథమ బహుమతి అందించారు. రాధాకృష్ణ భజన మండలి సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

తాత్కాలిక దారికి మరమ్మతు

బోయినపల్లి, ఆగస్టు 4:వేములవాడ వెళ్లె రహదారిలో స్తంభంపల్లి వద్ద తాత్కలిక రహదారిని కాంట్రాక్టర్ మరమ్మతులు చేయించాడు. స్తంభంపల్లి వద్ద చేపట్టిన వంతెన ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రయాణికుల సౌకర్యం కోసం పక్కనే పైపులు వేసి తాత్కాలికంగా వేసిన దారి మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలతో కొట్టుకుపోయింది. ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులు పడగా ఆదివారం ఎక్స్‌వేటర్, కూలీల సాయంతో దారిని పునర్నిర్మించారు.

లోతు చెరువుకు గేట్ల ఏర్పాటు

ముస్తాబాద్, అగస్టు 4: ముస్తాబాద్‌లోని లోతు చెరువుకు రూ. 4.5 లక్షలతో నాలుగు గేట్లు అమర్చినట్లు నీటిపారుదల శాఖ ముస్తాబాద్ సెక్షన్ డీఈ రవికుమార్ తెలిపారు. ఈ గేట్ల నుంచే నీటి సరఫరా అవుతుందని వెల్లడించారు. ఈ చెరువుద్వారా రామ్‌రెడ్డి పల్లి, గోపాల్‌పల్లి, నామాపుర్, గూడూరు, గూడెం, ముస్తాబాద్, పోతుగల్, తెర్లుమద్ది గ్రామాల ఆయకట్టు రైతులకు సాఫీగా సాగునీరు అందుతుందని వెల్లడించారు. ఇక్కడ నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.